GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 సంచిక : 352 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ మంగళవారం 01.07.2025 పేజీలు : 3




## పారిశ్రామికవాడలో...
# భారీ పేలుడు

- 15 మంది మృతి, 12 మంది పరిస్థితి విషమం
- 22 మంది కి కాలిన గాయాలు
- ప్రధాని మోదీసంతాపం









**టీ మీడియా ,జూన్ 30, హైదరాబాద్ బ్యూరో:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 13 మంది కార్మికులు మరణించినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. 12 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 90 మంది ఉన్నారని, 22 మంది కార్మికులు కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. ఆయన ప్రమాద స్థలిని పరిశీలించారు. భవనం శిథిలాలు తొలగిస్తేనే ఎంతమంది బాధితులున్నారో తెలుస్తుందన్నారు ఘటనాస్థలికి చేరుకున్న మంత్రి వివేక్ వెంకట స్వామి మీడియాతో మాట్లాడారు. ఘటన జరిగిన 15 నిమిషాల్లో స్పందించామన్నారు. కలెక్టర్, జిల్లా యంత్రాగంతో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. 34 మంది క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామని వివరించారు. 12 మంది ఐసీయూలో ఉన్నారని వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నమని తెలిపారు.ప్రమాదంలో కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని వివేక్ చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరించారా? అన్న విషయంపై ఒక రిపోర్ట్ వస్తుందని, ఆ తర్వాత ఈ ప్రమాద ఘటనపై క్లారిటీ వస్తుందని తెలిపారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రమాద బాధితులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని తెలిపారు.

### అత్యంత బాధాకరం

తెలంగాణలోనిసంగారెడ్డి జిల్లా పాశమైలారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాంని ప్రధాని మోదీఅన్నారు.

### ఇద్దరి మధ్య తోపులాట

ఈ క్రమంలో కార్మికుల కుటుంబాలు పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించాయి. తమ వారి ఆచూకీ చెప్పాలంటూ కుటుంబసభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలోకి వారిని వెళ్లనివ్వకుండా పోలీసులు నిలువరించారు. ఈ క్రమంలో కుటుంబసభ్యులు, పోలీసుల మధ్య కొద్ది సమయంపాటు తోపులాట చోటు చేసుకుంది. ఘటనాస్థలిలో కార్మికుల కుటుంబాలు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

### ప్రముఖుల సంతాపం

పాశమైలారం ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్?గ్రేషియాను ప్రకటించారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు పరిహారం, మెరుగైన వైద్యసహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిచాలని కోరారు. కంపెనీలో మెడిసిన్స్ కి సంబంధించిన పౌడర్ తయారు చేస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారని చెబుతున్నారు. కంపెనీలో దాదాపు 100 మంది వరకు పనిచేస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. కంపెనీలో పనిచేస్తున్న తమ వాళ్లకు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయటం లేదని చెబుతున్నారు. ఉదయం 9గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్టుగా తెలిసింది. ఫ్యాక్టరీ లోపల చిక్కుకున్న వారి కోసం వారి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

### క్షతగాత్రుల వివరాలు


నగ్నజిత్ బారి (20), ఒడిశా,రామ్ సింగ్ (50), ఒడిశా,రాంరాజ్(25), బిహార్,రాజశేఖర్ రెడ్డి (40), ఆంధ్రప్రదేశ్,సంజయ్ ముఖయా ( 25), బిహార్,ధన బీర్ కుమార్ దాస్ (28), బిహార్,నీలాంబర్ (19), ఒడిశా,సంజయ్ కుమార్ యాదవ్ (28), ఒడిశా,గణేశ్ కుమార్ (26),బిహార్,దేవ్చంద్(30), బీహార్, యశ్వంత్(30), విజయవాడ,అభిషేక్ కుమార్, బిహార్,నాగర్ జిత్ తివారి, ఒడిశా.

## మెడికల్ విద్యార్థులకు
# తీపి కబురు
### భారీగా స్టైపెండ్ పెంపు



**టీ మీడియా ,జూన్ 30, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలోని యూజీ, పీజీ మెడికల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. మెడికల్ విద్యార్థుల స్టైపెండ్ భారీగా పెంచుతూ ప్రకటన జారీ చేసింది. మెడికల్ విద్యార్థుల స్టైపెండ్‌ను దాదాపు 15 శాతం పెంచింది. వైద్య ఆరోగ్య శాఖ ఈ మేరకు జీవో విడుదల చేసింది. పెంచిన స్టైపెండ్‌లు హౌస్ సర్జన్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) డిగ్రీ, డిప్లొమా విద్యార్థులు, సూపర్-స్పెషాలిటీ మెడికల్, డెంటల్ ట్రైనీలు, సీనియర్ రెసిడెంట్‌లకు అందించనున్నట్లు తెలిపింది. పెరిగిన స్టైపెండ్ జనవరి 1, 2025 నుంచి అమలులోకి వచ్చేలా ప్రభుత్వం ఈ మేరకు జీవో జారీ చేసింది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో డెంటల్, ఎంబీబీఎస్, మాస్టర్స్ ఇన్ డెంటల్ సర్జరీ (%వీణా%)లో సూపర్ స్పెషాలిటీ చేస్తున్న డాక్టర్లు ప్రయోజనం పొందనున్నారు.తాజా ప్రకటన ప్రకారం.. హౌస్ సర్జన్లకు (మెడికల్/డెంటల్ రెండూ) నెలవారీ స్టైఫండ్ గతంలో రూ. 25,906 ఉంటే అది రూ. 29,792కు పెరుగుతుంది. పీజీ (డిగ్రీ) మొదటి సంవత్సరం వైద్యులకు స్టైఫండ్ రూ. 67,032, రెండవ సంవత్సరం రూ. 70,757, మూడవ సంవత్సరం రూ. 74,482లకు పెరిగింది. పీజీ (డిప్లొమా) మొదటి సంవత్సరం వైద్యులకు స్టైఫండ్ రూ. 67,032, రెండవ సంవత్సరం రూ. 70,757కు పెరిగింది.మొదటి సంవత్సరం సూపర్-స్పెషాలిటీ వైద్యులకు రూ. 1,06,461, రెండవ సంవత్సరం రూ. 1,11,785, మూడవ సంవత్సరం రూ. 1,17,103 చొప్పున స్టైఫండ్ అందిస్తారు. సూపర్-స్పెషాలిటీ %వీణా% డెంటల్ వైద్యులకు మొదటి సంవత్సరం స్టైఫండ్ రూ. 67,032, రెండవ సంవత్సరం రూ. 70,757, మూడవ సంవత్సరం రూ. 74,482 చొప్పున చెల్లిస్తారు. అలాగే సీనియర్ రెసిడెంట్లకు గౌరవ వేతనం రూ. 1,06,461కు పెంచినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం (జూన్ 29) జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం
### ఏపీ సర్కారుకు స్పష్టం చేసిన సీడబ్ల్యూసీ



**టీ మీడియా,జూన్ 30, ఢిల్లీబ్యూరో :** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై భారీగా అభ్యంతరాలున్నాయని పేర్కొంది. అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించాల్సి ఉందని పేర్కొంది. పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని చెప్పింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను పరిశీలించి కమిటీ.. 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేసింది.ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, ఏపీ-తెలంగాణలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతులు జారీ చేయడం సాధ్యమవుతుందని కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుకు అనుమతుల కావాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ సమీక్ష తప్పనిసరని తెలిపింది. ప్రాజెక్ట్ నివేదికలో లోపాలున్నాయని.. నీటి పంపకాల్లో జీడబ్ల్యూడీటీ తీర్పును ఉల్లంఘించేలా ఉన్నదని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. అనుమతుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు మొదట డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించాలని, వారిచ్చే సూచనల ఆధారంగానే నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొంది.దీనిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. సెంట్రల్ వాటర్ కమిషన్, జీడబ్ల్యూదీటీ పరిశీలించకుండా బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చేది లేదని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తేల్చి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇది బీఆర్ఎస్ పార్టీ పోరాటం విజయం.. తెలంగాణ విజయమన్నారు. బనకచర్ల పేరిట తెలంగాణ గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోయే ఏపీ కుట్రలకు ఇది చెంపపెట్టని.. తెలంగాణ నీటి హక్కులకు అన్యాయం చేసే విధంగా రూపొందించిన బనకచర్ల ప్రాజెక్టును పూర్తిస్థాయి లో నిలిపివేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని తెలియజేస్తున్నా మన్నారు.

## బిజెపికి ఎమ్మెల్యే
# రాజా సింగ్ రాజీనామా



**టి మీడియా,జూన్ 30,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహాల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరంపార్టీకార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే..తననుఅడ్డుకున్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు.ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. బీజేపీఅధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్దనాయకులుఅనుకుంటున్నారనిపేర్కొన్నారు. మీకో దండం.. మీ పార్టీకో దండమంట్టూ ఎమ్మెల్యే స్పష్టంచేశారు.ర్ణయంతీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు.ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులుఅనుకుంటున్నారని పేర్కొన్నారు. మీకో దండం.. మీ పార్టీకో దండమంట్టూ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు..

# రైల్వే ఛార్జీలు పెంపు

**టీ మీడియా,జూన్ 30, ఢిల్లీబ్యూరో :** భారత రైల్వే నాన్‌ఏసీ, ఏసీ ఛార్జీల విషయంలో కీలక మార్పులు చేసింది. ఛార్జీలను పెంచుతూ, టికెట్ బుకింగ్‌లో కొత్త నిబంధనలను జోడిస్తూ ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచే నూతన రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని రైల్వే శాఖ వెల్లడించింది.జూలై 1 నుంచి మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్-ఎసిఛార్జీలను కిలోమీటరుకు ఒక పైసా చొప్పున అలాగే అన్ని ఎ సి క్లాస్‌లకు సంబంధించి కిలో మీటరుకు రెండు పైసాల చొప్పున ఛార్జీలను పెంచుతున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందుకు సంబంధించి జూన్ 24న అధికారులు నూతన ఛార్జీలను ప్రతిపాదించారు. ఈ విషయం పై సోమవారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. నిత్యం రైళ్లలో ప్రయాణించే వారిని దృష్టిలో ఉంచుకొని సబర్బన్ రైళ్ల టికెట్ల ఛార్జీలలో ఎలాంటి మార్పు చేయలేదు.

మిగతా 3లో..



# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి

- ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయాలి
- జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్




**టీ మీడియా, జూన్ 30,మెదక్ జిల్లా ప్రతినిధి :**
బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ అధికారులను ఆదేశించారు. సోమవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ సమావేశం లో అదనపు ఎస్పీ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ప్రత్యేక బృందాలు ఎప్పటికప్పుడు నిగా ఉంచుతారు అదనపు స్పీడ్ మాట్లాడారు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా అదనపు ఎస్పీ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హోటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా డి డబ్ల్యు ఓ హైమావతి మెదక్ ఆర్డీవో రమాదేవి గారు మరియు శ్రీ సురేష్ బాబు డిపిఓ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉప్పలయ్య తూప్రాన్ డివిజన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ జ్ఞానజ్యోతి డి సి పి ఓ కరుణ లేబర్ డిపార్ట్మెంట్ నుండి సత్యంధ్ర ప్రసాద్ పోలీస్

# విద్యా సంస్థలపై దాడులు తప్పవు

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం




**టీ మీడియా,జూన్ 30,గోదావరిఖని :**
విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల పై అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా దాడులు చేస్తామని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం సోమవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో,జిల్లాలో ప్రస్తుత పరిస్థితులను చూసుకున్నట్లయితే ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్ పేరిట అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అసలు అడ్మిషన్ ఫీజు తీసుకొవచ్చా,తీసుకోరాద,అని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదని,ది తెలంగాణ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ (రెగ్యులేషన్ ఆఫ్ అడ్మిషన్ ఆఫ్ ప్రొహిబిషన్ ఆఫ్ క్యాపిటల్ ఫీ) ఆక్ట్ 1983, ఆక్ట్ నెంబర్ 5 ఆఫ్ 1983 చట్టం ప్రకారం అడ్మిషన్ ఫీజును ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు తీసుకోరాదని చట్టం చెప్తుందని ఆయన అన్నారు. కానీ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని విద్యార్థుల నుండి 2000 నుండి 5000 రూపాయల వరకు అడ్మిషన్ ఫీజుల పేరిట వసూలు చేయడం జరుగుతుందని,అడ్మిషన్ ఫీజు చెల్లించకుంటే మా పాఠశాలలో ప్రవేశం అడ్మిషన్ లేదని తల్లిదండ్రులను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆయన అన్నారు. నో ప్రాఫిట్ నో లాస్ ప్రింటింగ్ ఖర్చుతోటి విద్యార్థులకు విక్రయించాల్సిందిగా ఉన్నదని,కానీ లాభ పేక్షతోటి 1100 వందలకు దొరికే పుస్తకాలను 7500 వందలకు విక్రయిస్తున్నారు. అధిక ధరలకు పాఠ్య పుస్తకాలను విక్రయిస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నారని ఆయన అన్నారు. వో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం పాఠశాలలను నిర్వహించాలని, జీవో నెంబర్ 91 ప్రకారం పాఠశాల పేర్ల ప్రక్కన, కింద తోక పేర్లను పెట్టరాదని, స్పందించని విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. నియమ నిబంధనలు పాటించకుండా పాఠశాలలను నడుపుతే దాడులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్,జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్,రామగుండం మండల అధ్యక్షులు మాతంగి సాగర్,ధనాల దినేష్, తడిగొప్పుల సాయి,అనుప్,గంద్రెటి శివ, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన అదనపు ఎస్పి




**టీ మీడియా ,జూన్ 30 ,మెదక్ జిల్లా ప్రతినిధి :**
జిల్లాకార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ. ఎస్.మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలుచేయడ%శీ%జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై మా దృష్టికి వచ్చిన ఫిర్యాదులను నేరుగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని పేర్కొన్నారు

## రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- తహసిల్దార్ కు వినతి పత్రం



**టీ మీడియా , జూన్ 30, దేవరకద్ర:**
భారతీయ జనతా పార్టీ దేవరకద్ర మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కృష్ణంరాజు అధ్యక్షతన రైతు సమస్యలపై తహసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి దేవరకద్ర మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన దేవరకద్ర మండల బిజెపి నాయకులురైతు సమస్యలు... రైతు భరోసా పథకం కింద రైతులకు 1వ విడత మాత్రమే రైతు భరోసా ఇవ్వడం జరిగింది. ఇంకా రెండు విడతలు రైతు భరోసా నిధులు రైతు ఖాతాలో జమ చేయాలనిరైతులకు సన్న వడ్లకి క్వీ%శీ%టాలుకు 500/- రూపాయలు బోనస్ వెంటనే వారి ఖాతాలో జమ చేయాలి. రెండు లక్షల రుణమాఫీ కొందరికి మాత్రమే జరిగింది. మిగతా రైతులకు కూడా రుణమాఫీ వెంటనే అమలు చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు . ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ రాష్ట కౌన్సిల్ సభ్యులు యజ్ఞం భూపాల్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి దేవన్న సాగర్, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, రాచాల రాజు, కొండ వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ, నాగిరెడ్డి, అప్పి అంజన్ కుమార్, కుమ్మరి శ్రీనివాసులు, బాల గౌడ్, ప్రవీణ్ కుమార్, మాసిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, దొడ్ల శ్రీనివాసులు, అమరేందర్ రెడ్డి,పడమటి మహేష్, వాకిటి ఆంజనేయులు, రమేష్, శివారెడ్డి మండల వెంకటేశ్వర రెడ్డి, అరవిందు, బాలరాజు, %ూ% ఆంజనేయులు, నరహరి, గోపాల్, నరేష్, గోవిందు, యాదయ్య, గణేష్, తదితరులు కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



**టీ మీడియా, జూన్ 30,వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా కలిశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రవాణా శాఖ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామ శివారులో రూ 9.50 కోట్లతో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని నిర్మించేందుకు త్వరలోనే జీవో జారీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :**
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 87 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాది రెడ్డి భాస్కర్ రావ్ వర్ధంతి

- పలు సేవ కార్యక్రమాలు



**టీ మీడియా,జూన్ 30,గోదావరిఖని :**
మాదిరెడ్డి భాస్కర్ రావ్ 34వ వర్ధంతి సందర్భంగా మాదిరెడ్డి ఇందుమతి భాస్కర్ రావ్,చార్టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని ఉప్పల్, సమీపంలోని స్వరూప్ నగర్ లోని,శ్రీ కృష్ణ వృద్ధ ఆశ్రమంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం మాదిరెడ్డి భాస్కర్ రావు ముని మనవరాలు ప్రీతిక శరణ్య చేతుల మీదుగా వృద్ధులకు రైస్ బ్యాగ్,టవల్స్, బట్టలు,అన్నదానం,పండ్ల పంపిణీ చేయడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.



## బెస్ట్ అవలేబుల్ బకాయిలను చెల్లించాలి

- ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌కు డిబిఎఫ్ వినతి

**టీ మీడియా ,జూన్ 30 ,మెదక్ జిల్లా ప్రతినిధి:**
రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యార్థులకు చెల్లించాల్సిన దాదాపు 200 కోట్లు ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ విద్యార్థులు నరకయాతన పడుతున్నారని రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ విన్నవించినది. సోమవారం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అధ్వర్యంలో హైదరాబాదులో ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయం లో చైర్మన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా పి శంకర్ మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా 180 ప్రవేట్ పాఠశాలలో బెస్ట్ అవలెబుల్ ఉచిత విద్యా పథకం కింద ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డే స్కాలర్, రెసిడెన్షియల్ లో 26 వేల కు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు దాటుతున్న నేటికి పిల్లలను చాలా పాఠశాలలో చేర్చుకొకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఫిజు లు చెల్లించాలని తల్లిదండ్రులను, విద్యార్థులను మానసికంగా వెధిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పాఠ్యపుస్తకాలు, నోట్స్ బుక్స్ ను నేటికి అందజేయలేదు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫిజు బకాయిలను చెల్లించి ప్రవెట్ పాఠశాల యాజమానుల వేధింపుల నుండి తల్లిదండ్రులను, పిల్లల కాపాడాలని చదువులు సాఫిగా కొనసాగేలా చూడాలని కోరుతున్నామన్నారు. ఎస్సి, ఎస్టి కమీషన్ స్పందిస్తూ ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తిసుకెల్లి సమస్యను పరిష్కరిస్తనని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొంండ స్వామి, వివిధ సంఘాల నాయకులు రాజేష్, మక్తల్ పృధ్వీరాజ్, శ్రీను, సుధాకర్, లింగన్న, బ్యాగరి వేణు పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్

- అధికారులను సన్మానించిన పోలీస్ కమీషనర్

**టీ మీడియా,జూన్ 30,గోదావరిఖని :**
రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు,ఎన్ చంద్రశేఖర్,ఎం.అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని,ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి,ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్,ఏఓ శ్రీనివాస్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం,వామన మూర్తి, శ్రీనివాస్,రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంటపోచలింగం,పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు

- అక్రమ డిప్యూటేషన్ ను ఎత్తివేయాలి
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక



**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :**
విద్యార్థులకు అన్యాయం చేసి వేడుక చూస్తున్న అధికారులు విద్యార్థులకు జీవితాలతో చెలగాటం ఆడితే సహించేది లేదన్నారు. అక్రమ డిప్యూటేషన్ ను ఎత్తివేయాలి.
అని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక. ఈ సందర్బంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ సిపిఎం నాయకులు బాల్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి వీపనగండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఇంగ్లీష్ టీచర్ ను ఆర్థిక లావాదేవీలతో వనపర్తికి బదిలీ చేయడాన్ని అఖిలపక్ష ఐక్యవేదిక, సిపిఎం తరపున సంయుక్తంగా ఖండిస్తున్నాం. వీపనగండ్లలో బాలికల బాలుర పాఠశాలల్లో కలిపి ఒక్కరే ఇంగ్లీష్ టీచర్ ఉన్నాడని , అతన్ని ఐదు మంది ఇంగ్లీష్ టీచర్లు ఉన్న వనపర్తి బాలుర పాఠశాలకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. వెంటనే ఈ అక్రమ డిప్యూటేషన్ ను ఎత్తివేయకుంటే వనపర్తి లోని ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలు విద్యార్థి సంఘాలు ఏకమై ఉద్యమం చేస్తుందని, అతను ఇప్పటికీ వనపర్తి లో 18 సంవత్సరాలు పనిచేశాడని, రాజకీయ పార్టీలతో రాజకీయాలు చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండడని ఎట్టి పరిస్థితుల్లో వనపర్తి కి అతను వద్దని వనపర్తి ప్రజలు ఘంటా పదంగా చెప్తున్నారు. కనుక మంత్రి , జిల్లా కలెక్టర్ , వనపర్తి ఎమ్మెల్యే , ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఎం నాయకులు బాల్ రెడ్డి, దేవేందర్, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, టిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య, ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు రామస్వామి, కురుమూర్తి, రవి, ఇటుకూరి రంజిత్, నాగరాజు



## షూటింగ్లో పథకం గెలిచిన మౌనిక

**టీ మీడియా జూన్ 30, ఆత్మకూరు :**
షఉటింగ్ ఛాంపియన్షిప్‌బి2025 పోటీలలో కాంస్య పథకాన్ని సాధించిన కుమారి మౌనికను అభినందించిన తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమలు, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మాత్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి. వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి క్రీడల్లో రాణిస్తున్న మౌనికను, ఆమె తల్లిదండ్రులను, వారి కోచ్ మాస్టర్లను అభినందించి అమ్మాయికి భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు ఉన్న క్రీడల శాఖ మంత్రిగా తోడ్పడు నందిస్తానని అమ్మాయిని గ్రామ పెద్దలను ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి, క్రీడల ఎండి కి పరిచయం చేయడం ద్వారా కూడా అభినందనలు అందుకోవడం జరిగింది. అదేవిధంగా అమ్మాయి షఉటింగ్ ప్రాక్టీస్ చేయడానికి గ్రౌండ్ కి వెళ్లడానికి రవాణా సౌకర్యం, షఉటింగ్ కొరకు రైఫిల్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి, స్పోర్ట్స్ చైర్మన్ హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ అమ్మాయిని, వారి తల్లిదండ్రులతోపాటు గ్రామ పెద్దలను అభినందించడం జరిగింది. అదేవిధంగా శాప్ చైర్మన్ శివసేనారెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు కూడా అమ్మాయిని ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో మరింత రాయించాలని కోరుకోవడం జరిగింది. వారితోపాటు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి కూడా అభినందనలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆరేపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. రామచంద్రయ్య , ఆరేపల్లి మత్స్య సంఘం అధ్యక్షులు ఏటి వెంకటన్న , ఆరేపల్లి గ్రామం మాజీ ఉప సర్పంచ్ మోహన్ జి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డ్రైవర్ బాలయ్య , కర్నూల్ రాజు, చిన్నూరు సురేష్ పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం




**టీ మీడియా , జూన్ 30,మంచిర్యాల బ్యూరో :**
ఆర్కే 7 గని లో పదవి విరమణ పొందిన సీనియర్ మైనింగ్ సర్దార్ కోలా రాజయ్య ని మరియు చకినాల చంద్రయ్య ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టి బి జి కె ఎస్) సప్ప రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోపిట్ సెక్రెటరీ రాజు నాయక్,ట్రెజరర్ కొవ్వూరి ప్రతాప్, షిఫ్ట్ సెక్రెటరీ సాట్ల నర్సింగం ,బండారి వంశీకృష్ణ ,సోషల్ మీడియా ఇన్చార్జి సప్ప రాజులి మల్లికార్జున్ ,సుభాని, శ్రీనివాస్,కొప్పుల రవీందర్ లతో పాటు అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు పంపిణీ

- చేసిన బైండ్ల రాజ్ కుమార్



**టీ మీడియా, జూన్ 30 ,మెదక్ జిల్లా ప్రతినిధి**
చిన్న శంకరంపేట మండలంలోని సంగాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంబాజీపేట గ్రామానికి చెందిన బైండ్ల రాజకుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి నోట్ పుస్తకాలు మాత్రం విద్యార్థులు కొనుకుంటున్నారు. వారికి ఆ భారం లేకుండా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టను. విద్యార్థులు అందరూ బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలకు చేరాలని సమాజంలో మీ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ఎంచుకున్నందుకు రాజ్ కుమార్ కు చైల్డ్ సురక్ష ఫౌండేషన్ కు విద్యార్థుల తల్లిదండ్రులనుండి పాఠశాల తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. విద్యార్థులు జూన్ నెలలో పాఠశాల ప్రారంభం అయితే జూలై నెల చివరి వరకు కూడా పుస్తకాలు అందరూ కొనుకోలేరు, ఈ సారి చైల్డ్ సురక్ష ద్వారా రాజకుమార్ అందించిన పుస్తకాలు చాలా ఉపయోగకరం, యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు సమాజంలో విద్యార్థుల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో మదూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రవీన్ ఉపాధ్యాయులు నగరాణి, మహేష్ గ్రామ పెద్దలు బాలా గౌడ్ గంగాధర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహం సందర్శించిన ఎస్సీ అభివృద్ధి శాఖ సహాయక అధికారి మల్లేశం



**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ సహాయక అధికారి మల్లేశం సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం (బి) ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని రికార్డులు, విద్యార్థుల నివాస గదులు, మెనూ అమలు ప్రక్రియలను వారు పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన అధికారి వారికి చక్కటి ప్రణాళికతో ముందుకు సాగాలని, స్వీయ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. మంచి చదువు, సదాచారం, సమయ పాలనతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్, సిబ్బంది రజనీకాంత్, లక్ష్మీ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**టీ మీడియా ,జూన్ 30, మెదక్ జిల్లా ప్రతినిధి:** మహిళల, బాలికల భద్రతకె షిటీమ్స్ మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి. ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. మెదక్ షీటీమ్స్ జూన్ నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజర్స్ పట్టుకొని 03 ఎఫ్ ఆర్ ఐలను మరియు 13 ఈ పి టి కేసులను నమోదు చేయడం జరిగినది. రెడ్ హాండ్ గా తూప్రాన్ సబ్ డివిజన్ లో 29 మందిని, మెదక్ సబ్ డివిజన్ లో 43 మంది మొత్తం 72 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. షీ టీమ్స్ బృందాలు 34 అవగాహన కార్యాక్రమాలను ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భగా జిల్లా ఎస్పీ . డి. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963, పోలీస్ లకు ఫోన్ చేసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి నెంబరు పేర్లు గోప్యంగా ఉంచుతామని మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్ళల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహము చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ను మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. షీ టీం బృందలు తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్ ఆద్వర్యంలో షీటీమ్స్ బృందాలు పని చేయడం జరుగుతుందని. షీటీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవదాస్ కానిస్టేబుళ్లు ప్రమీల , విజయ్, స్వరూప, గంగామణి వారిడివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుంది. వారు పేర్కొన్నారు

# వికసిక్ భారత్ పై రచ్చబండ కార్యక్రమం



**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో బిజెపి రాష్ట్ర అధిష్టానం మేరకు జిల్లా పార్టీ పిలుపు మేరకు వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో మన ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల అభివృద్ధి పాలన వికసిక్ భారత్ గూర్చి రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి వనపర్తి రూరల్ మండలం అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షతగా వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , జిల్లా రథసారథి డి నారాయణ ,మాజీ జిల్లా అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ,సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి పాల్గొని ఈ సమావేశాన్ని పురస్కరించుకొని మన భారత ప్రధాని 11 సంవత్సరాల విజయోత్సవం మనిషి పుట్టినప్పటి నుండి మనిషి చనిపోయే వరకు ప్రజలందరికీ ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారని మనిషి పుట్టినప్పుడు ఆడ పిల్లలకు బేటి పడావో బేటీ బచావో పథకంతో మొదలుకొని నిరుపేదలకు మరుగుదొడ్ల నిర్మాణము ఉచిత సిలిండర్లు ఉపాధి హామీ పథకానికి ఒక రోజుకు కూలి 316 రూపాయలు,ఆయుష్మాన్ భారత్ తో ఆరోగ్య గ్యారెంటీ, బ్యాంకుల్లో ప్రతి ఒక్కరికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచిత బ్యాంక్ అకౌంట్లు, గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఒక మనిషికి ఆరు కిలోల చొప్పున రేషన్ బియ్యం,ఇంకా 500 సంవత్సరాలు వేచి చూసిన శ్రీరాముని ఆలయం నిర్మాణం, 370 ఆర్టికల్ ఇలాంటి ఎన్నో అభివృద్ధి పథకాలు మన ప్రియతమ ప్రధాని అమలు చేశారని వారు తెలియజేశారు. చందాపూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,కుమార స్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బాలరాజు , అనపర్తి మండల ప్రధాన కార్యదర్శులు వాకిటి సుదర్శన్ చిన్న నరసింహ, రాఘవేందర్, శివ,వరాల సంపత్,రామకృష్ణ వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు కార్యకర్తలు వనపర్తి మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పేలుడులోవైస్ ప్రెసిడెంట్ మృతి

- పాశమైలారంలో ఉద్రిక్తత..



**టీ మీడియా ,జూన్ 30,సంగారెడ్డి :** జిల్లాలోని పాశమైలారం సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ సైతం మృతి చెందారు. ఆయన ప్లాట్‌లోకి వచ్చిన సమయంలోనే రియాక్టర్ పేలుడు సంభవించినట్లు తెలుస్తున్నది. ప్రమాదం ధాటికి ఆయన కారు పూర్తిగా ధ్వంసమైంది. సంఘటనా స్థలంలో ఎస్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా సిబ్బందిని మోహరించారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పేలుడులో పరిశ్రమ కార్మికుల అటెండెన్స్ రిజిస్టర్లు సైతం దగ్ధమయ్యాయని సమాచారం. రికార్డులు ధ్వంసం కావడంతో కార్మికుల హాజరు, వివరాలు అస్పష్టత నెలకొంది. వైస్ ప్రెసిడెంట్ మృతితో కార్మికుల గుర్తింపులో ఆలస్యం జరుగుతున్నది. పరిశ్రమలో అత్యధికులు బిహార్, ఒడిశాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది. ముగ్గురు కాంట్రాక్టర్ల ద్వారా రోజువారీ పనులకు కార్మికులు వస్తున్నట్లు సమాచారం.

# అమ్మ చనిపోదాం అంటోంది

- మా టిఫిన్ బండికి అనుమతివ్వండి’
- కలెక్టర్ వద్దకు 8 ఏళ్ల బాలుడు



**టీ మీడియా,జూన్ 30,గుంటూరు:** చిన్న వయసులో తమకు వచ్చిన కష్టాన్ని చూసి చలించిపోయాడు 8 ఏళ్ల బాలుడు. అధికారులు తమ సమస్యను పట్టించుకోకపోవడంతో విసిగివేసారాడు. దీంతో ఏకంగా కలెక్టరేట్ మెట్లు ఎక్కాడు. తమ కుటుంబానికి జీవనాధారమైన టిఫిన్ బండిని నడుపుకునేందుకు అనుమతించాలని వేడుకున్నాడు. తన తల్లి పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని వాపోయాడు. ఈ క్రమంలో అందరం చనిపోదామని అమ్మ అంటోందని అందుకే కలెక్టరేట్‌కు వచ్చానని చెబుతున్నాడు ఆ బాలుడు. తన కుటుంబానికి జీవనాధారమైన టిఫిన్ బండిని పెట్టుకునేందుకు అనుమతించాలని గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం ఇచ్చాడు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గుంటూరు నగరంలోని వెంకట్రావు పేటకు చెందిన అలవాల రాధిక స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద గతంలో టిఫిన్ బండి నడుపుతూ కుటుంబాన్ని పోషించేంది. రోడ్డు విస్తరణ పనుల వల్ల ఇటీవల ఆ బండిని తొలగించారు. దీంతో జీవనోపాధి కోల్పోయామని హాస్పిటల్ బయట పరిసరాల్లో ఎక్కడైనా టిఫిన్ బండి పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని రాధిక పలుమార్లు అధికారులకు విన్నవించింది. అయినా ఫలితం లేకపోయింది. దీంతో రాధిక కుమారుడు యశ్వంత్ ఈ విషయమై వినతిపత్రం ఇచ్చేందుకు ఇవాళ కలెక్టరేట్?కు వచ్చాడు. తమ టిఫిన్ బండిని కాలువలో పడేశారని, జీవనానికి ఇబ్బందిగా ఉందని యశ్వంత్ వాపోయాడు. బండి పెట్టుకోవడానికి అనుమతివ్వాలని కోరినా ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో అమ్మ చనిపోదామని అంటోందని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు గుండె సంబంధిత సమస్య ఉందని, టిఫిన్ బండి పెట్టుకునేందుకు అనుమతివ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశాడు. దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వినతి పత్రాన్ని తీసుకొని నగరపాలక సంస్థ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. యశ్వంత్ కుటుంబానికి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు.

## మౌలిక వసతుల కల్పనపై నివేదిక

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**టీ మీడియా,జూన్ 30, గోదావరిఖని :** వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి,వైద్య కళాశాలను వైద్య సంచాలకులు శివరాం ప్రసాద్,టీఎస్ఎంఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తో కలిసి హాస్పిటల్,వైద్య కళాశాలను పరిశీలించి అనంతరం కళాశాలలో నిర్వహించిన జిజిహెచ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... వైద్య కళాశాల,టీచింగ్ ఆసుపత్రులలో మౌలిక వసతుల,ఫ్యాకల్టీ వివరాల పై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ రూపొందించిందని అన్నారు. జాతీయ వైద్య కౌన్సిల్ నియమించిన రాష్ట్ర వైద్య బృందం పర్యటించి నివేదిక తయారు చేసిందని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ కమిటీ సభ్యులు,డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ శుభాకాంక్షలు

- గౌనికాడి యాదయ్య

**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం భగత్ సింగ్ నగర్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగిని అయినా మన్నెమ్మ గత 33 సంవత్సరాలుగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఉమెన్ మజ్దూర్ గా పనిచేసి సోమవారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వనపర్తి పట్టణంలోని శ్రీనిక బ్యాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన మన్నెమ్మ పదవి విరమణ కార్యక్రమం కి హాజరై మన్నెమ్మకు శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య. అధికారులు, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు శాలువాలు కప్పి, బొకే లు ఇచ్చి ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవివిరమణ కార్మికులకుఐ ఎన్ టియుసి సన్మానం



**టీ మీడియా, జూన్ 30, మంచిర్యాల బ్యూరో:** పదవి విరమణ పొందిన కార్మికులకు ఫిట్ కమిటీ తరఫున పదవి విరమణ శుభాకాంక్షలు, కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు పిట్ సెక్రెట్రీ మహేందర్ అసిస్టెంట్ ఫిట్ సెక్రెట్రీ సిగిరి తిరుపతి మరియు నాయకులు సాగర్ , బి తిరుపతి ,హనుమంతు ,రాజనర్సు ,రాజారాం ,ప్రవీన్ సాయి గౌడ్ ,రవి ,సత్తయ్య ,సత్తన్నా ,సుభాన్ పాషా ,నాగేశ్వర్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు పదవి విరమణ పొందిన కార్మికులు తమ ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవాలని కుటుంబ సభ్యులకు ఫిట్ సెక్రటరీ మహేందర్ తెలియజేయడం జరిగింది.

## కుల వ్యవస్థ లేని గ్రామంగా తీర్చిదిద్దుతాం



**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో సివిల్ డే సందర్భంగా వనపర్తి డిప్యూటీ ఎమ్మార్వో చక్రపాణి, వనపర్తి రూరల్ ఏ ఎస్ఐ బాలయ్య, ప్రముఖ కవి జన జ్వాల, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం నాగరాజు,ప్రముఖ స్వేరో టీచర్ చింతకుంట కిరణ్, దళిత ఉద్యమ నేత మెంటపల్లి రాముడు, మాజీ సర్పంచ్ బాలయ్య, మంద దేవన్న, మాజీ ఉపసర్పంచ్ రాజు, మెంటపల్లి గ్రామ మహిళలు యువకులు, పెద్దలు పాల్గొని మా గ్రామంలోని కుల వ్యవస్థ లేనటువంటి గ్రామంగా ఉంటామని అందరం సమానంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

## రైల్వే ఛార్జీలు పెంపు

**నూతన రైల్వే ఛార్జీలు ఇలా ఉన్నాయి!**



సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కిలోమీటర్ల వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 నుంచి 1500 కిలో మీటర్ల వరకు టికెట్‌పై ఐదు రూపాయలు , 1500 నుంచి 2500 కిలోమీటర్ల వరకు 10 రుపాయలు, 2501 నుంచి 3 వేల కిలో మీటర్ల వరకు టికెట్‌పై 15 రూపాయలు చొప్పును పెంచినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. జూలై 1 నుంచి సాధారణ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ప్రయాణికులు రైలు ప్రయాణానికి కిలోమీటరుకు అర పైస ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు నూతన ఛార్జీలు అమలుకావని తెలిపింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ జులై 1 నుంచి అమల్లోకి తీసుకురావాలంటూ అన్ని జోన్ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి.




## అమ్మవారి ఆలయం మూడు నెలలు మూసివేత..

**టి మీడియా,జూన్ 30,శ్రీశైలం:** శ్రీశైలం దేవాలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. జులై 1 నుంచి సెప్టెంబర్ 31 శ్రీశైలంలోని ఇష్టకామేశ్వరి దేవి ఆలయ సందర్శనను నిలిపివేయనున్నారు. ఇష్టకామేశ్వరి ఆలయ యాత్రను అటవీ అధికారులు నిలిపేశారు. పులుల సంతానోత్పత్తి సమయం కావడంతో ఇష్టకామేశ్వరి ఆలయ సందర్శనకు భక్తులను అనుమతించడం లేదని అటవీ అధికారులు తెలిపారు. జంగిల్ రైడ్ పేరుతో ఇష్టకామేశ్వరి ఆలయానికి అటవీశాఖ వాహనాలు నడుపుతుంది. శ్రీశైలంలోని ఇష్టకామేశ్వరి ఆలయం నల్లమల అడవులలో ఉంది. భద్రతా కారణాలు, వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆలయానికి వెళ్ళే దారిలో దట్టమైన అడవి, కొండలు ఉన్నాయి. అందుకే, భద్రత మరియు వన్యప్రాణుల సంరక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని అటవీ అధికారులు తెలిపారు.

ఇష్టకామేశ్వరి ఆలయం, శ్రీశైలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటి. ఇది అమ్మవారికి అంకితం చేయబడిన ఆలయం. భక్తులు ఇక్కడ కు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు తీరుతాయని నమ్ముతారు. అయితే, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా.. తాత్కాలికంగా సందర్శన నిలిపివేయబడిందని శ్రీశైలం ఫారెస్ట్ రేంజ్ అధికారులు తెలిపారు.

## ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్



**టి మీడియా,జూన్ 30,అమరావతి బ్యూరో:** ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేరు ఖరారు అయినట్లుగా తెలుస్తోంది. నామినేషన్ వేయమని ఆయనకు సమాచారం వచ్చినట్లుగా తెలుస్తోంది. రాయలసీమ రెడ్డి వర్గానికి ఈ సారి అవకాశం వస్తుందని చాలా మంది అనుకున్నారు. గత కొన్నాళ్లుగా రాయలసీమకు చాన్స్ దక్కడం లేదు. పదవులు కూడా కోస్తా ప్రాంతానికే ఇస్తున్నారు. కేంద్ర మంత్రి పదవులు, రాజ్యసభ పదవులు కూడా వారికే ఇస్తున్నారు. అధ్యక్ష పదవి కూడా.. రాయలసీమ ప్రాంత నేతకు ఇచ్చి దశాబ్దాలు అవుతోంది. అందుకే ఈ సారి కిరణ్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లాంటి వాళ్లు చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ హైకమాండ్ వేరుగా ఆలోచించింది. మాధవ్ ..బీజేపీకి అత్యంత నమ్మకస్తుడు. ఆయన తండ్రి పీవీ చలపతిరావు ఆరేళ్ల పాటు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. బీసీ వర్గానికి మాధవ్ కూడా చురుకైన నేతగా గుర్తింపు పొందారు. కూటమి పార్టీలను సమన్వయం చేసుకోవడంలో ఆయన సమర్థత చూపుతారని హైకమాండ్ భావించినట్లుగా తెలుస్తోంది.

కిరణ్ కుమార్ రెడ్డి గత ఎన్నికలకు ముందుపార్టీలోకి వచ్చారు. విష్ణువర్ధన్ రెడ్డిపై వైసీపీ ముద్ర ఉంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి అనుకూలంగా ఉండేవారని.. అమరావతిపై కించ పరిచే వ్యాఖ్యలు చేయడం.. ఇతర కారణాలతో ఆయన ఇమేజ్ దిగజార్చుకున్నారని చెబుతున్నారు. ఈ కారణంగా రాయలసీమ రెడ్డి నేతల కన్నా.. మళ్లీ కోస్తా నేతకే చాన్సివ్వాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.



## ఆర్టిజన్ కార్మికుల సమ్మె బాట

**టీ మీడియా,జూన్ 30,గోదావరిఖని :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,000 మంది ఆర్టిజన్ కార్మికుల విద్యార్హత బట్టి కన్వర్షన్ చేయాలని కోరారు. తెలంగాణ విద్యుత్ కార్మికుల సంఘం పెద్దపెల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ మాట్లాడుతూ...గత తొమ్మిది నెలల నుండి అనేక దఫాలుగా ప్రభుత్వానికి యాజమాన్యానికి తమ యొక్క సమస్యలను విన్నవించుకున్నా కూడా ఎటువంటి స్పందన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టిజన్ కార్మికులు సమ్మెబాట పట్టారు. పెద్దపల్లి జిల్లా ఆర్టిజన్ కార్మికులు సోమవారం రామగుండం ట్రాన్స్కో డివిజన్ ఆఫీస్ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం యాజమాన్యం తమతో చర్చలు జరిపి ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ డిమాండ్ పరిష్కరించాలి. లేనిపక్షంలో జులై 14 ఉదయం 6 గంటల నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటాం. ఈ సమావేశంలో రామగుండం డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## దళితులని కించపరిస్తే శిక్షార్హులు

- అందరూ సమానత్వంతో ఎదగాలి
- తహసిల్దార్ సరస్వతి

**టీ మీడియా, జూన్30,వనపర్తి బ్యూరో :** పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో దళితుల చేత కొబ్బరికాయలు కొట్టించిన తహసిల్దార్ సరస్వతి. ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రకారం అందరూ సమానమేనని, ఎవరైనా దేవాలయాలోకి రానియకుండా అవమానపరిచినట్లు, కించపరిచినట్లయితే, కులం హేతరమైన ఎలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ కేసులు నమోదు అవుతాయని స్వేచ్ఛాయుతంగా గ్రామంలో సోదర భావంతో అందరు సమానంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శోభారాణి, మాజీ ఉపసర్పంచ్ జి.సుదర్శన్ రెడ్డి,కొండన్న,అలివేలమ్మ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావస్థ లో బీసీ వెల్ఫేర్ హాస్టల్ బిల్లింగ్

- అదనపు కలెక్టర్ కువినతిపత్రం



**టీ మీడియా,జూన్ 30,గోదావరిఖని :** రామగుండం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్ బిల్లింగ్ ను మరొక చోటుకు మార్చాలని,నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా కమిటీ,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కమిషనర్ జె.అరుణశ్రీ కి,సోమవారం వినతి పత్రం అందించిన నేషనల్ హ్యూమన్ రైడ్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్,గోదావరిఖని సప్తగిరి కాలనీ బీసీ వెల్ఫేర్ హాస్టల్ బిల్లింగ్ శిధిలావస్తలో ఉంది. దానికి ఈ వర్షాకాలం చుట్టూ పరిసర ప్రాంతాల్లో వాటర్ ఉండడం ద్వారా విద్యార్థులకు ప్రమాదం, కలిగే అవకాశాలు ఉన్నందున వారి తల్లిదండ్రుల సూచనల మేరకు,బిల్డింగ్ కట్టి చాల రోజులు అయినందున బిల్లింగ్ శిథిలావస్థ లో ఉంది,దాన్ని రిపేర్ చేయకపోవడం విద్యార్థులకు ఇబ్బందిగా మారింది వర్షాకాలం ఏదైనా జరిగితే పిల్లలు ప్రమాదానికి గురై అవకాశం ఉందని వారి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున బిల్డింగ్ మార్చి వేరే చోటకి విద్యార్థిని విద్యార్థులకు సురక్షితమైన బిల్లింగ్ చూసి వారిని అక్కడికి చేర్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నామతాబాద్ కిరణ్ జీ,మశబతుల పవన్ పాల్గొన్నారు.